# గోపురం

## బలివాడ కాంతారావు

తొలిసారి అమెరికా గడ్డపై కాలుపెట్టిన రోజు, అక్కడ ఆనవాయితీ ప్రకారం కొందరు పూలగుత్తులను అందించారు. మరికొందరు పళ్లు, మిఠాయి ప్యాకెట్లు, వేరొకరు స్వాగత వచనాలు పలికే కార్డులు తెచ్చారు. ఎన్నడూ వినని గొంతుకలు కొన్ని టెలిఫోను మీద స్వాగత వచనాలు పలికాయి. అందులో ఒక గొంతుక మరచిపోలేని గొంతుక. స్వచ్ఛమైన తెలుగులో క్లుప్తంగా తెలిపిన స్వాగతవచనాలివి. ఆవిడ ఆరు వందల మైళ్ళ దూరం నుంచి ప్రత్యేకంగా చేసిన టెలిఫోను కాల్ అది.

జెట్‌లాగ్ నుంచి బయటపడ్డాక ఆమె విషయం ఆలోచనలో పడ్డాను. ఎవరీమె? వేషమెలాంటిదో? ఆమె నిజరూపం తెలుసుకోగలనా? మావాడు కొంపతీసి ఆమె వెంటపడుతున్నాడా? అనుమానం అశాంతిని రగుల్కొల్పగానే మా అబ్బాయిని ఆవిడ గురించి అడిగాను.


"వసుంధర వాళ్ల వాళ్లను చూడ్డానికి న్యూజెర్సీ వెళ్ళింది. అక్కడనించే మీకు ఫోను చేసింది. వారం రోజుల్లో తిరిగి వచ్చేస్తుంది. ఇక్కడ డిన్నరుకు తొలి ఆహ్వానం ఆమెదే" అన్నాడు.

"ఎంత వయసు? ఏం చేస్తుంటుంది? అసలు వాళ్లదేవూరు?"

"ఆమె యింటికి డిన్నరుకు వెళ్తారుగా"


"నీకు ఆవిడ విషయం యేమీ తెలీదా?"

"నాకు తెలిసింది తక్కువ. మీరే అడిగి తెలుసుకుంటే మంచిది. నీ జీతం యెంత? నువ్వు యేం చేస్తున్నావు? ఇలా అడిగితే యిక్కడ తప్పు పట్టారు. మీ అభిప్రాయాలను ఆమెపై రుద్దడానికి ప్రయత్నించకపోతే మనసువిప్పి జవాబులు చెప్పుందేమో



వసుంధరను కలుసుకునే రోజు రానే వచ్చింది. ఏప్రిల్ నెలాఖరు. మావాడు యూనివర్శిటీ నుంచి వచ్చాక బయలుదేరాం. రాత్రి యెనిమిదైనా యీ ఆస్టిన్ నగరంలో యింకా వెలుగుంది.
పార్కులో కారు పార్కు చేసాక దిగాం. రెండంత స్థుల యిళ్ల కూడలిలో ఆమె పై అంతస్థులో వుంది. అంతా కలపతో కట్టిన యిల్లే. మెట్లు కూడా కలప తోనే. పైకి వెడుతుండగా మౌనంగా నమస్కారం చేస్తూ స్వాగతం పలికింది. ఇల్లు అధునాత నంగా అలంకరించబడినా మన 'లేపాక్షి'లో దొరికే హస్తశిల్పుల ప్రతిభకు చిహ్నలైన కొన్ని వస్తువులు అమర్చబడి వున్నాయ్. అటువేపు బాల్కనీలోనికి వెళ్ళి నిల్చున్నాను. పచ్చని గడ్డివరదాల అంచుల్లో రంగురంగు వూవులతో మొక్కలు వరసగా వున్నాయి. మధ్యలోనున్న చెట్టు నిండుగా నారింజరంగు వూలు విరబూసివున్నాయి.

ఆకుపచ్చని ఝరీ అంచునేత చీరకట్టింది. కళ్లకు కళ్లద్దాలు తప్పించి ఒంటిమీద మరే ఆభరణాలూ కనిపించలేదు. వ్రేలికి ఉంగరమైనా లేదు. చేతుల్లో కండరాలు వదులుగా కదులుతున్నాయి. ఒక్కరే వుంది కదా! ఈమెకు పెళ్ళి కాలేదా? లేక విడాకులు



వుచ్చుకుందా? భర్త వేరేచోట పనిచేస్తున్నాడా? మరి పిల్లలు? నాలోరేగిన ప్రశ్నలను ఆమెమీద ప్రయోగించలేదు. ఎవరికోసమో బెంగపెట్టుకున్న చిన్నపిల్లలాంటి మనస్తత్వంతో బ్రతుకుతున్నదనిపించింది. వంకాయ ముద్ద కూరతోపాటు, పులుసు, పచ్చడి, ఆవకాయ అప్పడాలు, చివరగా తేనె పోసిన పళ్లసలాడ్.

తిరిగి వచ్చినా ఆమె ఆకారం తప్పించి యింకేమీ ఆమె విషయంలో తెలుసుకోలేకపోయాను. మావాడిని తిరుగుడలలో అడిగాను.

"ఆవిడ మనలను అంత ఆప్యాయతతో ఆదరించింది కదా—నివ్వు ఆమెకు యేదైనా వుపకారం చేసావా!"

"ఇక్కడ సహాయం చెయ్యడం ఒక అలవాటుగా తీసుకుంటాం. మీరు సహాయం అనుకుంటే—నేను చేసింది ఒక్కటే"

"ఏమిటది?"

"ఆమె కొత్త కారు కొనుక్కోలేదు. పాతకారు సరైనది యెంచి పెట్టాను"

"నామీద కూడా అంత శ్రద్ధ గౌరవం యెందుకో?"

"ఆ కారణాలు తెలుసుకోవాలంటే యిక్కడ వున్నప్పుడే ప్రయత్నించండి" అన్నాడు.

వ్యవహారం మళ్లీ మొదటికొచ్చింది. ఈమె పొంగి పొరలే కాల్వా? లేక ఆకాశానికెగిరే కెరటమా? వుబలాటం.

ఇక మా తొలిప్రయాణం మొదలైంది. అమెరికాలో వుట్టిన ప్రతి వ్యక్తీ జీవితకాలంలో ఒక్కసారైనా దర్శించాలని కోరుకునే ప్రదేశం, గ్రాండ్ కెనియన్. మేం వెళ్తున్నామని తెలిసి వసుంధర కూడా మాతో ప్రయాణానికి సిద్ధమైంది. విమానంలో 'లాస్‌వెగాస్' వరకూ వెళ్లాం. అక్కడ ఒక కొత్తకారు అద్దెకు తీసుకుని మావాడే డ్రైవ్ చేస్తుంటే బయలుదేరాం.

ఆ రాత్రికి 'కింగ్‌మాన్' పట్నంలో ఒక హోటల్‌లో బసచేసి ఉదయమే బయలుదేరాం. త్రోవలో 'అరిజోనా' యెడారి. ఇసుక కొండలను దొలిచి రోడ్లు వేశారు. తుప్పలు రోడ్డుకు ఇరువైపులా చూసి విసిగిపోతుంటే చప్పన పైకి యెగసిన పైను చెట్లు అక్కడక్కడా కనిపిస్తున్నయ్. ఈ చెట్లు రానురాను దట్టమైన అడవిలా మారి గ్రాండ్ కెనియన్ వరకూ వ్యాపించిరా. దూరాన కొండలపైభాగం మంచుతో కప్పబడివుంది. గ్రాండ్ కెనియన్‌కు ప్రధానమైన గేటుదాటి లోనికి వెళ్ళి మొదటి వ్యూపోయింట్‌లో కాలుపెట్టాను. తుప్పల మధ్యనున్న ఈ ప్రదేశంలో నిల్చున్నాను. ఎదరగా ప్రకృతి మలచిన చిత్రమైన రంగుల అద్భుత కళాఖండం చూసి అలా అక్కడే కూర్చుండిపోయాను. కోట్లాది సంవత్సరాలుగా వీచినగాలి, కురిసిన మంచు, వాన ఈ కొండకోరల్లో సున్నపురాయిని, గట్టిపడ్డ యిసుక చేరినరాయిని అరగదీసి అద్భుత శిల్పాలుగా నిలబెట్టింది. నేను ఈ ప్రదేశంలో నివసించిన ఆదిమవాసుల గుహల్లోనికి వూహలో దొచ్చుకున్నాను. వాళ్ళు జంతువులను వేటాడుతున్నట్లు ఆకులవే దుస్తులుగా వాడుకోవడం చూస్తున్నాను. తరువాత చిన్నపల్లెలను నిర్మించుకున్న వూబ్లో జాతివాళ్లు మట్టికుండల్లో వంట చేసుకుంటుంటే ఆ పొగ సెగ నాకే తగులుతున్నట్లు భ్రమపడ్డాను. వంద యేళ్ల క్రితం ఆ ప్రదేశాన్ని గుర్రాలమీద స్వారీ చేసుకుంటూ వెడుతున్న తెల్లవాళ్లు కనిపించినట్లయింది.

నా భుజం మీద మా అబ్బాయి తట్టి "లేవండి" అనేవరకు నేను గతంలో వుండిపోయాను. ప్రక్కన వసుంధర లేదు. ఇంత మనోహర దృశ్యం నుంచి చూపును యింకోవేపు యెలా త్రిప్పగలిగింది? ఇక్కడ ప్రకృతి విశ్వరూపదర్శనమిస్తుంటే అది చూసి ఆమె ఆత్మ మేల్కొనలేదా?

ఎండవున్నా మధ్యాహ్నం రెండు గంటలకే కొద్దిగా చలిగా వుంది. రోడ్డుకు అటువైపు నడచి 'యువపాయ్ వ్యూ పాయింట్" చేరుకున్నాం. ఎదరగా మరేం అడ్డంకులు లేవు. కళ్లముందర గ్రాండ్ కెనియన్ గ్రాండ్‌గా నిల్చునివుంది. అక్కడ వున్న దుర్భిణీ నుంచి చూసాను. దూరంలోనున్న శిల్పాకారాలు యెదరగా మబ్బులు చెదరి యెగురుతున్న దూది కుప్పల్లా వున్నయ్. ఆ పైకెగిరి మబ్బులచాటు నించి చూస్తే దివినించి భువిని చూసినట్లు వుంటుంది కదా. నావూహ నిజమైనట్లు ఆ మబ్బుల మీద నుంచి విమానం యెగురుతోంది.

ఇటూ అటూ చూసాను. మావాళ్లెవరూ నా చుట్టుపట్ల లేరు. కదలివస్తే మ్యూజియం ప్రక్కనే వసుంధర కనిపించింది. మిగతావాళ్లేరంటే ఒక కచ్చారోడ్డు చూపిస్తు 'అలా దిగువకు దిగారు' అంది. వాళ్లు తిరిగి పైకి రాడానికి కొంత సమయం పడ్తుంది. ఈమె గురించి తెలుసుకోడానికి యింతకన్నా అవకాశం దొరకదని ఆ రాతిమీద రెండో చివర నేను కూర్చున్నాను. ఆమె చూస్తున్నవేపే నేనూ చూస్తూ చప్పన 'అదిగో అటు చూడండి. ఆ మధ్యలో ఒంటరిగా పైకెగసిన ఆ కొండ ఆకారం కనిపించిందా?"

"దానివేపే యింతసేపూ చూస్తున్నాను"

'అది శ్రీరంగం దేవాలయ గోపురంలా వుంది కదూ?'

ఆమె మాటాడకుండా అటువేపు చూస్తుంటే నాలోరేగిన మధురానుభూతితో

'ఆ గోపురం మానవులు నిర్మిస్తే ఈ గోపురాన్ని ప్రకృతే నిర్మించింది' అన్నాను.

'నా కంటికి ద్రాక్షారామం భీమేశ్వరుడి గుడిగోపురంలా కనిపిస్తోంది' అంది

'ఇదిశివుని గుడిగోపురం అనే యెందుకనుకుంటున్నారు?'


---

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగారి భార్య శ్రీమతి లలితాశాస్త్రికి నేరేడు పళ్ళంటే మహా ప్రీతి. వాళ్ళ పెళ్ళైన కొత్తలో శాస్త్రిగారు ఒక రోజు నేరేడు పళ్ళు కొనుక్కొని వచ్చారు. ఆయన కాళ్ళూ, ముఖం కడుక్కొని వచ్చేలోగా లలిత గబగబా నాలుగైదు పళ్ళు తినేశారు ఆగలేక. శాస్త్రీజీ వచ్చి భోజనం వద్ద కూర్చుంటూ "భర్తకు కూడా ఇవ్వకుండా భార్య తాను ముందు పళ్ళు తినడం మనింట్లోనే చూస్తున్నాను" అన్నారు, ఆమెను ఆటపట్టించడానికని సీరియస్‌గా వున్నట్లు నటిస్తూ. అంతే! ఆయనకు కోపం వచ్చిందనుకుని లలిత కంగారుపడిపోతూ, "అబ్బే! నేను తినలేదే. అయినా మీరు లెక్కపెట్టి తెచ్చారని నాకు తెలియదు" అంటూ ఏమేమో చెప్పబోయారు. శాస్త్రిగారు నవ్వుతూ "ఆ పళ్ళు తెచ్చింది నీ కోసమే. నీకు ఇష్టమనే తెచ్చాను. సరదాగా నిన్ను ఆటపట్టించడానికి అలా అన్నాను. ఇంతకూ ఆ పళ్ళు నేను లెక్క పెట్టి తేలేదు. నీ నోరే నిన్ను పట్టిచ్చింది" అంటూ అద్దం తెచ్చి లలిత చేతికిచ్చారు. అద్దంలో జేగురు రంగు అంటిన తన పళ్ళను, నాలుకను చూచుకొని లలిత ఒకటే నవ్వు.



— శ్రీమతి గొల్లాపిన్ని (పాణ్యం) వసుంధ రాదేవి

---



ముగ్గురు ఆడవాళ్ళు ఇలా మాట్లాడుకుంటున్నారు:

"మా వారు ఓసారి అమెరికా వెళ్ళినప్పుడు నాకు డైమండ్స్ తెచ్చారు" చెప్పింది మొదటావిడ.

"మా వారు స్విట్జర్లాండ్ వెళ్ళినప్పుడు రిస్ట్ వాచ్ తెచ్చారు" చెప్పింది రెండో ఆవిడ.

"హూ.. మా ఆయన ఇంగ్లండ్ వెళ్ళినప్పుడు నాకు సవతిని తెచ్చారు" మూల్గుతూ చెప్పింది మూడో ఆవిడ.

—దుర్గాశేఖర్

ఆమె మౌనంగా చేతిలోనున్న గైడ్ పుస్తకంలో నున్నపటం చూపిస్తూ

"మనం చూస్తున్నది ఈ గోపురాన్ని. ఇక్కడ యేం రాసిందో చదవండి'' అంది.

"శివా టెంపిల్" అని చదివి "బాగుంది వీళ్ళు మన దేవాలయాల పేరు పెట్టారే!'

తరువాత మౌనం. నేను కలుగజేసుకుని "ఒక్క విషయం అడగనా" ప్రశ్నించాను.

'అడగండి'

'ఇంత అందమైన ప్రదేశాన్ని చూసి మీరు ఉప్పొంగిపోలేదేం'

'ఇంతకన్నా అందమైన ప్రదేశాలను చూసానుకా బట్టి'

'ఒక్క ప్రదేశం చెప్పండి చాలు' అన్నాను.

'వర్షాకాలంలో రామచంద్రపురం నుంచి కాల్వ గట్టు రోడ్డు మీదుగా ధవళేశ్వరం వెళ్లే వుంటారు. ఆ కాలవలో తెర యెత్తుకుని కదిలే పడవలూ ఆ పచ్చదనం ఆ పూలమలారం, ఆ పడవ పాటలూ, ఆ తియ్యని కొబ్బరి నీరూ, కడియం జామిపళ్ళు, రాజమండ్రి సీతాఫలాలు...అది నిజంగా భూతల స్వర్గం కాదా?'

'నేనూ రామచంద్రపురం వాడిని'

'మావూరు మనిషి వచ్చారని మీతో కలసివచ్చాను'

'అక్కడ మీ అమ్మా నాన్నా వుండాలి. ఏ వీధిలో వున్నారు?'

'అదొక పెద్దగాథ' అని నిట్టూర్చింది.

'నాతో ఆ గాథ చెప్పకోడానికి అభ్యంతరం వుండదనుకుంటాను. మీకు యిష్టమైతే చెప్పండి'

ఆమె మాట్లాడడానికి కొంత వ్యవధి తీసుకుంది. ఆ మాటలైనా నావేపు చూసి పలకలేదు. రెండోవేపు తిరిగి ఆమె ముఖ భంగిమలు నా కళ్లయెదట పడకుండా నెమ్మదిగా యిలా చెప్పసాగింది.

'మా నాన్నగారు రామచంద్రపురం హైస్కూల్లో టీచరుగా పనిచేసేవారు. నా బాల్యం హైస్కూలు విద్య అక్కడే. ఇద్దరు అన్నయ్యలు. ఒక అక్క వున్నారు. పూర్వులు గడించిన భూమిని అమ్మి, అది చాలకపోతే యింటిని కుదువబెట్టి కొడుకులను హైదరాబాద్ పంపించి మరీ చదివించారు. అక్కనూ నన్నూ కూడా చదివించారు. అన్నిటికన్నా జీవితంలో విద్య ప్రధానం అన్నారు. విద్యాదానం అంత వుత్తమ దానం యింకొకటి లేదన్నారు. మా అన్నయ్యలకు సులువుగా పెళ్ళిళ్లు అయిపోయాయి. నాన్న కట్నాలు ఒక వ్రతంలా వుచ్చుకోరుగా! మాయిద్దరి పెళ్ళిళ్ళు డబ్బులేక చెయ్యలేకపోయారు. అన్నయ్యల జీతాలు వాళ్లకే సరిపోయేవి. అక్కకూ నాకూ ఉద్యోగాల్లో చేరాలనివున్నా అంత సులువా? రిటైరయ్యాక నాన్న హైదరాబాద్ చిన్న అన్నయ్య యింటికి తరలి వచ్చారు. అప్పటికే పెద్దన్నయ్య పై చదువులకని అమెరికా వచ్చి యిక్కడే స్థిర పడిపోయాడు. తరువాత చిన్నన్నయ్య అక్కనూ నన్నూ ఈ దేశానికి తెచ్చేశాడు. ఇక అమ్మా నాన్న అక్కడేం చేస్తారు? రామచంద్రపురం యింటిని కూడా అమ్మేశారు. ఇంకెవరు నావారున్నారని నా దేశం వెళ్తాను"

ఆమె ఆగి ఆగి చెప్పిన ఈ వివరాలు విన్నాక నేను ఆలోచనలో పడ్డాను. మన దేశంలో మధ్య తరగతి జీవిత విధానం ఆడపిల్లకు పెట్టిన అన్ని కట్టుబాట్లు గుర్తుకొచ్చినయ్. ఆడపిల్ల పుట్టిన దగ్గరనించి గతించేవరకూ యే మగాడిపైనో ఆధారపడేతత్వం ఇక ఈనాటి పెళ్లికూతురు దగ్గర నుంచి చదువుకున్న పెళ్లికొడుకు కాంక్షిస్తున్నవేమిటి?

'పిల్ల తెల్లగా వుండాలి
అందంగా కనిపించాలి
చదువుకొని వుండాలి
ఉద్యోగం చెయ్యాలి
పెద్ద కట్నం తేవాలి

ఈ కోరికలతో వచ్చినయెందరి యెదట తల వంచి కూర్చుందో? ఇందులో యేఒక్కటి తక్కువైనా రాజీపడని సంస్కారహీనుల మూతివిరుపుల తిరస్కార బాణాలతో గుచ్చిన గాయాల బాధను యెన్నిసార్లు సహించిందో? ఇంత తెలివితేటలు నమ్రతతో వున్న ఒక అపూర్వమైన ఆడదాని శారీరక సుఖాన్ని తల్లికావాలన్న ఆకాంక్షను బలిచేసిన మన వ్యవస్థమీద అక్కసుతో అన్నాను.

'ఇక్కడ చూసాను. కోటీశ్వరుని కూతురు కూడా నేను గడించి చదువుకుంటాను. నా యిష్టమైనవాడిని పెళ్లి చేసుకుంటానంటోంది. ఈ దేశం వచ్చాకనైనా యెవర్నో ఒకర్ని యెంచుకుని పెళ్లి చేసుకోలేకపోయారా?'

'ఈ వయసులో పెళ్లా? ఇప్పుడు పెళ్లి తెచ్చే సుఖం యేముంటుంది?'

'ఎలాగూ మీరు సుఖంగా వున్నట్లు లేదు' అన్నాను మాటలు నములుతూ.

'సుఖపడడానికి యెన్నిదారులు లేవు?'

'ఒక్క దారి చెప్పండి'

'తీరని కోరికను తలచుకున్నా హాయినిస్తుంది కదా'

'మీకేదో కోరిక వుందని తెలుసుకున్నాను. అదేంటో చెప్పగలరా? తెలుసుకుందామన్న వుబలాటంతో అడుగుతున్నాను'

ఆమె మౌనం దాల్చింది. చెప్పడానికి సంశయిస్తున్నట్లుంది. ఇంతలో క్రిందకు దిగినవాళ్లు వచ్చేసారు. సూర్యాస్తమయం చూడడానికి బయలుదేరాం. 'డెజర్టు వ్యూ' అన్న ప్రదేశానికి వెళ్ళాం. ఇక్కడ ఒక వాచ్ టవర్ వుంది. ఈ కొండల్లో కలసిపోయినట్టు నిరాడంబరంగా రాళ్లను పేర్చి కట్టారు. ఆ గోడలపై ఆదిమవాసులు గుహల్లో గీచిన బొమ్మల నమూనాలను చిత్రించారు.

మేం వెళ్లేసరికి యింకా కొండలపై భాగాలు తెలుపు, నారింజ రంగులతో మెరిసిపోతున్నయ్. వసుంధర ఒక చెట్టుకింద బండరాయిమీద కూర్చుంది. నేనూ ఆ ఒడ్డుకు చేరి దిగువగా కాలవలా కనిపిస్తున్న కొలరడో నదిని చూస్తున్నాను. ఎదరగా ఎడమప్రక్కకు పడమర వేపు వేగంగా దిగిపోతుంటే చలిగాలి వెర్రిగా వీస్తోంది. రానురాను కొండలోయల్లో దిగువభాగం నల్లబడిపోతోంది. పిట్టలు అరుస్తూ చెట్లమీదకు వస్తున్నాయ్. కొండ అంచున సూర్యుడు గ్రహణం పట్టినట్టు తిరిగిపోయి ఒక్కసారి మాయమైపోయాడు. తిరుగు ప్రయాణం కొద్ది నిమిషాల్లో వుందని చప్పన

'మీ కోరిక చెప్పరా?' అని ప్రాధేయపూర్వకంగా అడిగాను.

ఆమె అలా పశ్చిమానికి చూస్తూనే నెమ్మదిగా 'సూర్యుడు అస్తమించాడు. మళ్లీ ఉదయిస్తాడు. నేను అస్తమించాక మళ్లీ ఉదయించలేను. నా అస్థికలు గోదావరిలో నిమజ్జనం కావాలని కోర్కె. దీనికి కావలసిన డబ్బు, వీలునామా అప్పడే ఒకచోట పెట్టాను' అంది.

నేను ఆమెవేపు తిరిగాను. వసుంధర బదులు నా కంటికి గుడి గోపురం కనిపించింది. ✱

x"ఈసారి మేము చాలా టపాకాయలు కొనాలనుకొంటున్నాము వదినా!" గర్వం ఒలికించింది సీతారత్నం.

"ఆ...మేము టపాకాయలకోసం లోన్ కూడా తీసుకోవాలనుకొంటున్నాములే వదినా!" గొప్పగా చెప్పింది హైమావతి.



బెడ్ బాంబ్

"మా ఫ్రెండ్ ఒకడు గిన్నిస్‌బుక్‌లో ఎక్కాలని పెద్ద బాంబు కాల్చాడు"

"మరి ఎక్కాడా?"

"ఆ...ఆస్పత్రి బెడ్ ఎక్కాడు."

-జె. రఘుప్రసాద్